క్లుప్తంగా

ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి



కొడకండ్ల: దుర్గామాత దయ, ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మంగళవారం గిర్నితండా, మైదంచెరువుతండాలు సంయుక్తంగా నిర్వహించిన దుర్గామాత వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆచార సాంప్రదాయాలకనుగుణంగా వేడుకలను గిరిజనులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులకు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ధరావత్ రాజేష్‌నాయక్ జ్ఞాపికను అందజేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్, దేవరుప్పుల, పెద్దవంగర అధ్యక్షులు నల్ల శ్రీరామ్,సురేష్, నాయకులు సునీల్‌రెడ్డి, సోమనర్సయ్య, భిక్షపతి, మనోహర్, సుధీర్, రాము, నాగరాజు, సతీష్‌గౌడ్, యాకేష్ పాల్గొన్నారు.

'బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించండి'

లింగాలఘణపురం: ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉప ఎన్నికలో వరంగల్, ఖమ్మం, నల్లగొండ నియోజవర్గంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని నియోజకవర్గ కోఆర్డినేటర్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవికుమార్, మాజీ ఎమ్మెల్యే రాజయ్యలు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బూత్ ఇన్‌చార్జ్‌లు పట్టభద్రులకు అర్థమయ్యే విధంగా చెప్పి ప్రశ్నించే గొంతుక రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ జయశ్రీ, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాసు, వైస్ ఎంపీపీ కిరణ్‌కుమార్, ఎంపీటీసీ రాజిరెడ్డి పాల్గొన్నారు.

ఖాళీ స్థలాల్లో వెలసిన డబ్బాలు



బచ్చన్నపేట: మండల కేంద్రంలో ఖాళీ స్థలం కనిపిస్తే చాలు ఆక్రమించి డబ్బాలను ఏర్పాటు చేస్తున్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రహరీ పక్కన, అలాగే ఆర్ అండ్ బీ అతిథి గృహం వద్ద మూడు కొత్త రేకుల డబ్బాలను ఏర్పాటు చేశారు. ఈ డబ్బాలను ఉంచాలని ఒక వర్గం నాయకులు, వద్దని మరో వర్గం వారు గ్రామ పంచాయతీ స్పెషలాఫీసర్‌కు ఫిర్యాదులు కూడా చేశారు. గతంలో కూడా పలువురు డబ్బాలను ఏర్పాటు చేసి దుకాణాలను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాల పక్కన మూత్ర శాలల నిర్మాణానికి రూ. 5 లక్షల నిధులు మంజూరయ్యాయి. అయినా పలువురు అడ్డుకోవడంతో మూత్రశాలల నిర్మాణం ఆగి పోయింది. ఆ స్థలంలో రేకుల డబ్బాలను ఏ ర్పాటు చేయడంపై పలువురు ఆక్షేపణ తెలుపుతున్నారు. ఈ విషయమై గ్రామ ఈఓ, పంచాయతీ కార్యదర్శి అనిల్‌రాజ్‌ను వివరణ కోరగా డబ్బాలను ఏర్పాటు చేసుకోవడానికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని అక్రమంగా ఏర్పాటు చేసిన వాటిని తొలగిస్తామని తెలిపారు.

భగవద్గీత పారాయణంలో బంగారు పతకాలు



జఫర్‌గఢ్: భగవద్గీత పారాయణ పోటీల్లో జఫర్‌గఢ్ మండల కేంద్రానికి చెందిన అంచూరి కమల, దాంశెటి శ్రావ్య బంగారు పతకాలు సాధించారు. ఈ మేరకు కర్నాటక రాష్ట్రం మైసూర్‌లో దత్తస్వామి చేతుల మీదుగా పతకాలను అందుకున్నారు. మైసూర్‌కు చెందిన శ్రీదత్తపీఠం ఆధ్యాత్మిక సంస్థ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ పద్ధతి ద్వారా భగవద్గీత పారాయణ పోటీలు నిర్వహించగా కమల, శ్రావ్య పాల్గొని బంగారు పతకాలను సాధించడం జరిగింది. కాగా, పతకాలు సాధించిన మహిళలను ఆర్యవైశ్యసంఘం నాయకులు, మహిళలు అభినందించారు.

తెరుచుకున్న వాటర్ ప్లాంట్



చిల్పూరు: మండలంలోని కృష్ణాజీగూడెంలో మంగళవారం నుంచి వాటర్ 22 ప్లాంట్ తెరుచుకోవడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఇటీవల 'సాక్షి' దినపత్రికలో 'వాటర్ ప్లాంట్ తెరుచుకునేది ఎప్పుడో' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీంతో పంచాయతీ కార్యదర్శి తండా రాంబాబు లీజుకు తీసుకున్న నిర్వాహకులతో మాట్లాడి రిపేరు చేయించి నీటిని అందజేశారు.

అసంపూర్తిగా జీపీ భవనాలు

- ఆరేళ్లుగా ముందుకు సాగని పనులు
- నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలంటున్న స్థానికులు



ఉప్పుగల్లులో నిర్మాణం పూర్తికాని జీపీ భవనం

జఫర్‌గఢ్: గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా చేపట్టిన గ్రామ పంచాయతీ నూతన భవనాల నిర్మాణ పనులు పూర్తికాక అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. నిధుల కొరత మూలంగా ఆరేళ్లవుతున్నా పనులు నిలిచిపోయాయి. ఎంజీఎన్‌ఆర్ ఈజీఎస్ (ఉపాధిహామీ) ద్వారా మండలంలోని ఆరు గ్రామ పంచాయతీలకు నూతన భవనాలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఒక్కో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి రూ.13 లక్షల నిధులు మంజూరు చేశారు. ఇట్టి నిధులతో హిమ్మత్‌నగర్, ఓబులాపూర్, షాపల్లి, ఉప్పుగల్లు, తిమ్మాపూర్, రఘునాథ్‌పల్లి గ్రామాల్లో భవన నిర్మాణ పనులు చేపట్టారు. పూర్తిస్థాయిలో నిధులు మంజూరు చేయకపోవడంతో నిర్మాణ పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. ఓబులాపూర్, రఘునాథ్‌పల్లి, హిమ్మత్‌నగర్ గ్రామాల ప్రజాప్రతినిధులు మాత్రం ముందుగా పెట్టుబడులు పెట్టి ఆ తర్వాత నిధులు తెచ్చుకొని భవన నిర్మాణ పనులు పూర్తి చేశారు. మిగితా గ్రామాల్లో మాత్రం ఆ పరిస్థితి లేకపోవడంతో భవనాలు అసంపూర్తిగానే మిగిలిపోయాయి. భవన నిర్మాణ పనులు పూర్తి స్థాయిలో చేపట్టాలంటే ఒక్కో జీపీ భవన నిర్మాణానికి అదనంగా నిధులు మంజూరు చేయాల్సి ఉంది. ఇప్పటికే పాత జీపీలు శిథిలావస్థలో ఉండడం వల్ల పాలనాపరంగా ఇబ్బందులు తలెత్తడంతో తిమ్మాపూర్, షాపల్లి గ్రామాల్లో అసంపూర్తి భవనాల్లోనే పంచాయతీ కార్యదర్శులు కార్యాకలపాలు కొనసాగిస్తున్నారు. ఉప్పుగల్లులో మాత్రం పాత కమ్యూనిటీ భవనంలోనే జీపీని కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అదనపు నిధులను మంజూరు చేసి అసంపూర్తిగా ఉన్న గ్రామ పంచాయతీ భవనాలు పూర్త య్యేలా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నిధులు వచ్చాక పూర్తి చేస్తాం..

పూర్తి స్థాయిలో నిధులు రాకపోవడంతోనే గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణ పనులు పూర్తి చేయలేకపోయారు. మంజూరైన వాటిలో హిమ్మత్‌నగర్, ఓబులాపూర్, రఘునాథ్‌పల్లి జీపీ భవనాలు పూర్తి అయినప్పటికీ ఉప్పుగల్లు, తిమ్మాపూర్, షాపల్లి జీపీ భవనాలు ఇంకా అసంపూర్తిగానే ఉన్నాయి. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. నిధులు వచ్చిన వెంటనే భవనాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాం.

\- సుమన్, ఎంపీడీఓ

వైభవంగా లక్ష్మీనృసింహస్వామి కల్యాణం



రఘునాథపల్లి: కల్యాణం నిర్వహిస్తున్న వేద పండితులు



లింగాలఘణపురం: కల్యాణానికి సిద్ధమైన ఆలయం

రఘునాథపల్లి: మండలంలోని నిడిగొండలో లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద గోవిందనామస్మరణలతో మంగళవారం లక్ష్మీనృసింహస్వామి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. వేద పండితులు కృష్ణమాచార్యులు, కె కళ్యాణ్‌స్వామి, ఆలయ అర్చకులు కెవిజికె ఆచార్య, వీరరాఘవాచార్యస్వామి, శ్రీనివాసాచార్యస్వామి, తోయప్పన్‌ఆచార్యస్వామి, అనంత్‌స్వామి, గోవిందంస్వామి వేద మంత్రాల నడుమ శాస్త్రోక్తంగా స్వామివారి తిరునక్షత్రం సందర్భంగా ఉత్సవ మూర్తులకు అత్యంత భక్తిశ్రద్ధలతో కల్యాణోత్సవం జరిగింది. రాత్రి వీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. నిర్వాహకులు పీఏసీఎస్ చైర్మన్ గంగిడి నర్సింహారెడ్డి, ఆలయ చైర్మన్ ఎలపాటి గోపాల్‌రెడ్డి, కర్ల జయపాల్‌రెడ్డి, పర్రెడ్డి మనోహర్‌రెడ్డి, ఏరువ ప్రభాకర్‌రెడ్డి, రాంరెడ్డి, నడికట్టు మహేందర్‌రెడ్డి, బొంగు ఐలయ్య, మాల వీరస్వామి పాల్గొన్నారు.

నేడు బండ్లగూడెంలో..

లింగాలఘణపురం: మండలంలోని బండ్లగూడెంలో స్వయంభువుడిగా వెలసిన బండగుట్ట లక్ష్మీనృసింహస్వామి కల్యాణోత్సవం ఈ నెల 22న భక్తుల నడుమ కనుల పండువగా జరుగనుంది. భక్తుల కోరిన కోర్కెలు తీర్చే లక్ష్మీనృసింహ ఆలయం సుమారు వెయ్యి ఏళ్ల క్రితం వెలసిందని, ఆలయం వద్ద ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన జలసిరులు కలిగిన (గుండం) ఉండడంలో నీరు తాగితే భక్తుల ఆరోగ్యాలు మెరుగు పడుతాయని నమ్మకం. ఆలయంలో ప్రతి ఏడాది వైశాక శుద్ధ చతుర్దశిన కల్యాణోత్సవం జరుగుతుంది. కల్యాణోత్సవానికి ఆలయాన్ని రంగులతో అలంకరించారు. భక్తులకు తగిన సౌకర్యాలను కల్పించారు. సుమారు 150 ఏళ్ల క్రితం నుంచి లింగాలఘణపురం మండల కేంద్రానికి చెందిన లింగాల చెన్నారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ పునరుద్ధరణ జరిగి కల్యాణోత్సవం నిర్వహిస్తూ పూర్వ వైభవానికి కృషి చేస్తున్నారు. నృసింహస్వామి కల్యాణోత్సవానికి వచ్చే భక్తులకు నిర్వాహకులు తగిన సౌకర్యాలను ఏర్పాటు చేశారు.

'బ్లాక్ మెయిలర్ తీన్మార్ మల్లన్న'



మాట్లాడుతున్న రవిశంకర్

రఘునాథపల్లి: తీన్మార్ మల్లన్న నయవంచకుడు, బ్లాక్ మెయిలర్, యూ ట్యూబ్ ఛానల్ పేరిట ఎంతో మందిని బెదిరించి వందల కోట్లు అక్రమంగా సంపాదించాడని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ కోఆర్డినేటర్ సుంకె రవిశంకర్ ఆరోపించారు. మంగళవారం బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేష్ అధ్యక్షతన జరిగిన గ్రాడ్యుయేట్స్ బూత్ ఇన్‌చార్జ్‌ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తీన్మార్ మల్లన్న ఛానల్, ఇన్‌స్టాలో కామెంట్ ఆప్షన్ బంద్ ఉంటుంది, నన్ను ఎవరూ ప్రశ్నించొద్దన్నది ఆయన విధానం.. అలాంటి వ్యక్తిని గెలిపిస్తే ప్రయోజనం ఉండదన్నారు. పట్ట భద్రులు విజ్ఞతతో ఆలోచించి ప్రశ్నించే గొంతుకైన ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని ఆయన పిలుపు నిచ్చారు. మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మాట్లాడుతూ మండలంలోని రెండు బూత్‌ల్లో 1,821 మంది ఓటర్లు ఉన్నారన్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డికి వన్‌సైడ్‌గా ఓట్లు పడేలా కృషి చేయాలన్నారు. నాయకులు శాగ నాగరాజు, గూడ కిరణ్, కొడిదేటి శంకర్, మడ్లపల్లి సునిత, దొనికల రమాదేవి పాల్గొన్నారు.

రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి

బచ్చన్నపేట: ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో బీఆర్‌ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని బీఆర్‌ఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు, జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోట ఆగయ్య అన్నారు. మండల కేంద్రంలో విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు బంధు సమితి జిల్లా మాజీ కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు చల్ల శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బొడిగం చెంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పులిగిళ్ల పూర్ణచందర్, వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్‌రెడ్డి, ఎంపీటీసీ కర్ణాల వేణు గోపాల్, నాయకులు పాల్గొన్నారు.

'మతోన్మాద విధానాలు అవలంబిస్తున్న బీజేపీ'



స్టేషన్‌ఘన్‌పూర్: దేశంలో బీజేపీ ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోదీ మత విద్వేషాలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేస్తూ మతోన్మాద విధానాలను అవలంబిస్తున్నారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు ఎండీ.అబ్బాస్‌అలీ అన్నారు. మండలంలోని శివునిపల్లిలో మంగళవారం సీపీఎం జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అబ్బాస్‌అలీ మాట్లాడారు. దేశంలో బీజేపీ పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేలా ప్రజలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నాలు పండించే రైతులకు బోనస్ అందిస్తామనడం సమంజసం కాదన్నారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో రైతులకు పెట్టుబడులకు డబ్బులు లేక ఇబ్బందులకు గురవుతున్నారని, రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. జూన్ మొదటి వారంలోనే బ్యాంకు రుణాలు, సకాలంలో ఎరువులు, విత్తనాలు అందించాలన్నారు. విజ్ఞులైన పట్టభద్రులు ఆలోచించాలని, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని ఆయన కోరారు. సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు, ఇర్రి అహల్య, రాపర్తి సోమయ్య, సాంబరాజు, యాదగిరి, రమేష్, జిల్లా కమిటీ సభ్యులు ఎండీ.షబానా, బూడిద గోపి, జోగు ప్రకాష్, విజేందర్, నరేందర్, సోమన్న, వెంకటేష్, ఉపేందర్ పాల్గొన్నారు.

హెచ్చరిక లైన్ల ఏర్పాటు

రఘునాథపల్లి: హనుమకొండ–హైదరాబాద్ జాతీయ రహదారిలో పోలీస్‌స్టేషన్ యూటర్న్ వద్ద సేఫ్టీ మెజర్‌మెంట్స్‌లో భాగంగా పోలీసులు మంగళవారం తెల్లటి లైన్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై దూదిమెట్ల నరేష్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎన్‌హెచ్ అధికారుల సహకారంతో ప్రమాదాల నివారణకు తగు చర్యలు చేపట్టామన్నారు.

'హామీలను విస్మరించిన కాంగ్రెస్'



మాట్లాడుతున్న రాము

కొడకండ్ల: మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చాక హామీలను విస్మరించి మోసం చేయడమే కాంగ్రెస్ నైజమని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పేరం రాము అన్నారు. మంగళవారం మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు ఎన్ని వడ్లైనా పండించుకొంటే క్వింటాకు రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేసే బాధ్యత తనదని నిజామాబాద్ సభలో సీఎం చెప్పారని, సోమవారం జరిగిన క్యాబినేట్ సమావేశం అనంతరం సన్న వడ్లకే బోనస్ ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించడంతో రైతుల పరిస్థితి దిక్కుతోచని విధంగా మారిందన్నారు. రాష్ట్రంలో 90 శాతం మంది రైతులు దొడ్డు వడ్లు సాగు చేస్తే కేవలం పదిశాతం మాత్రమే సన్న వడ్లను సాగు చేస్తారని, ప్రతిపక్షంలో ఉన్నపుడు దొడ్డు వడ్లకు మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేసిన సీఎం రేవంత్‌రెడ్డి సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం సరికాదన్నారు. దొడ్డు, సన్న అనే కొర్రీలు లేకుండా రైతులు పండించిన ధాన్యానికి ఇచ్చిన హామీ ప్రకారం బోనస్ అందించి మాట నిలబెట్టుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తీన్మార్ మల్లన్నను గెలిపించాలి



జనగామ: మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

జనగామ: ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్ అభ్య ర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టీపీసీసీ సభ్యుడు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. డీసీసీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జక్కుల అనిత వేణుమాధవ్, వార్డు అధ్యక్షులు జనార్ధన్, సంజీవరెడ్డి, మచ్చ ప్రవీణ్, బొరెల్లి సిద్ధులు, ఎనగందుల వెంకటేష్, బృంగి భాస్కర్, మిద్దెపాక స్టాలిన్, పరశురాములు, మైనార్టీ మహిళ నాయకురాలు మున్ని బేగం, విజయ్ పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయం

నర్మెట/బచ్చన్నపేట: ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికలో తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమని కాంగ్రెస్ రాష్ట్ర యువనాయకుడు నాగపురి కిరణ్ కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నర్మెట మండలంలోని మచ్చుపహాడ్, బచ్చన్నపేట మండలంలోని కొడవటూర్, కట్కూర్ గ్రామాల్లో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు జడల రమేష్‌గౌడ్, చైర్మన్ గొల్లపల్లి కుమారస్వామి, మల్లం శ్రీనివాస్, యాదగిరిరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, కార్తీక్, బుచ్చిరెడ్డి, శశి, ఉదయ్ పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్: ఎమ్మెల్సీ ఉపఎన్నికలో తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాండ్ల దేవేందర్‌పటేల్ అన్నారు. ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ సంక్షేమ సంఘం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లన్నకు సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ

రఘునాథపల్లి: ఈ నెల 27న జరగనున్న వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నిక పోలింగ్ కేంద్రాలను మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జనగామ ఆర్డీఓ కొమురయ్య పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.

దేవాలయానికి మైక్‌సెట్ అందజేత



మైక్ సెట్ అందజేస్తున్న నగేష్ తదితరులు

నర్మెట: మండలంలోని వెల్దండ ఆంజనేయస్వామి దేవాలయానికి తండ్రి పిట్టల విష్ణుమూర్తి జ్ఞాపకార్థం తనయుడు పిట్టల నగేష్ ఆలయ అర్చకుడు శ్రీధర్‌కు మంగళవారం మైక్‌సెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మంకెన అగి రెడ్డి, తాజామాజీ సర్పంచ్ నర్రా వెంకట రమణారెడ్డి, బీఆర్‌ఎస్వీ జిల్లా అధ్యక్షుడు వంగ ప్రణీత్‌రెడ్డి, కొంపెల్లి భాస్కర్, పాము దామోదర్, బుస్సి కరుణాకర్‌రెడ్డి, కాసర్ల రాజు, పిట్టల నరేష్, మంద వాసురెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఇసుక ట్రాక్టర్ల స్వాధీనం

రఘునాథపల్లి: మండలగూడెం, ఎల్లారెడ్డిగూడెంలో ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఎస్సై దూదిమెట్ల నరేష్ మంగళవారం తెలిపారు. మండలగూడెం గ్రామానికి చెందిన చింతకాయల నరేష్, ఎల్లారెడ్డిగూడెంలో పర్వత సుమన్‌లు వారి ట్రాక్టర్లతో అయా గ్రామాల వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్రమ ఇసుక తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేశామని, అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై హెచ్చరించారు.

ఎంసెట్ ర్యాంకర్‌కు సన్మానం

స్టేషన్‌ఘన్‌పూర్: ఇటీవల విడుదలైన ఈఏపీసెట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 9వ ర్యాంకు సాధించిన మండలంలోని శివునిపల్లికి చెందిన కొంతం మణితేజను స్థానిక స్పోర్ట్స్ అండ్ కల్చరల్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ర్యాంకర్ మణితేజను శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి పెసరు సారయ్య, ర్యాంకర్ తండ్రి కొంతం వేణుగోపాల్, క్లబ్ బాధ్యులు యంజాల ప్రభాకర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

బోర్ బావి పనులు ప్రారంభం

చిల్పూరు: మండలంలోని శ్రీపతిపల్లి గ్రామ సమీపంలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద మంగళవారం గ్రామానికి చెందిన దాత మాలోత్ రాజు మంగళవారం బోరుబావి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తుల తాగునీటి ఇబ్బందులు తీర్చేందుకు రూ. 1.50 లక్షల సొంత ఖర్చుతో బోర్ వేయించామన్నారు. పిట్టల బాలకృష్ణ, పాలబోయిన సురేష్, మోతె మహేష్ పాల్గొన్నారు.

సివిల్స్ అభ్యర్థులకు ఉపకార వేతనాలు

జఫర్‌గఢ్: ఈ సంవత్సరంలో సివిల్స్ పరీక్ష హాజరయ్యే అభ్యర్థులకు కొంగర ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఉపకార వేతనాలు ఇవ్వనున్నట్లు సంస్థ ప్రతినిధులు కొంగర గంగాధర్‌రావు, జెట్టి రవికుమార్ మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులను ప్రోత్సహించేందుకు జూన్ 23న పరీక్ష నిర్వహించి ప్రతిభ చూపించిన అభ్యర్థులందరికి ప్రిలిమ్స్ పరీక్షలు పూర్తయ్యే వరకు ఉపకార వేతనాలను చెల్లించనున్నట్లు వారు తెలిపారు. ప్రిలిమ్స్ పరీక్షలు రాసే ప్రతి అభ్యర్థి అర్హులేనన్నారు. వివరాల కోసం 9346777568 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

రాజిరెడ్డి మృతి తీరనిలోటు

దేవరుప్పుల: దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోలి రాజిరెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రాజిరెడ్డి కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆమె వెంట నాయకులు నల్ల శ్రీరామ్, ఇనుముల నాగరాజు, కాడబోయిన గణేష్ తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం

చిల్పూరు: మండల కేంద్రానికి చెందిన గోవిందు ఉప్పలమ్మ, ఆకుల సురేష్‌లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగాకాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. సురేష్, యాదవరెడ్డి, సునీల్, కోల రమేష్, లవన్‌కుమార్, రవీందర్‌రెడ్డి, పరమేష్, కిష్టయ్య ఉన్నారు.

ప్రేమేందర్‌రెడ్డి గెలుపుతోనే అభివృద్ధి

దేవరుప్పుల: వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డిని గెలిపిస్తే పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి అనివార్యమని బీజేపీ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ కసి భాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు కాసాని సత్తయ్య అధ్యక్షతన నిర్వహించిన మండల బూత్ ఇన్‌చార్జ్‌ల కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజశేఖర్ గౌడ్, కోటేశ్వరరావు, సోమన్న, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వపరంగా చికిత్స అందించేందుకు చర్యలు

దేవరుప్పుల: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీ పథకం కింద బాధితురాలికి వైద్యచికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటామని కాంగ్రెస్ ఎస్సీసెల్ రాష్ట్ర చైర్మన్ ప్రీతమ్ అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని చౌడూరులో కాంగ్రెస్ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు ఇనుముల నాగరాజు తల్లి లక్ష్మి అనా రోగ్యానికి గురికాగా పరామర్శించారు. బాధితురాలికి ఉచిత వైద్యం అందేలా చర్యలు తీసుకోవా లని డాక్టర్ పెరమాండ్ల రామకృష్ణను ఆదేశించారు.

మూత్రశాలలు నిర్మించాలి

బచ్చన్నపేట: మండల కేంద్రంలో మూత్రశాలలు లేక చాలామంది ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల సౌకర్యార్థం టాయ్‌లెట్లు నిర్మించాలని బచ్చన్నపేట–1 ఎంపీటీసీ నల్లగోని పుష్పబాలకిషన్‌గౌడ్ కోరారు. ఈ మేరకు మంగళవారం గ్రామ స్పెషలాఫీసర్‌కు వినతి పత్రం అందజేశారు.

రాజీవ్‌గాంధీకి ఘన నివాళి



నర్మెట: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



కొడకండ్లలో..



రఘునాథపల్లిలో..



బచ్చన్నపేటలో..



జఫర్‌గఢ్: పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

నర్మెట/కొడకండ్ల/బచ్చన్నపేట/రఘునాథపల్లి/జఫర్‌గఢ్: మాజీప్రధాని, స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతిని జిల్లా వ్యాప్తంగా మంగళవారం కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు భూక్య జయరాం, ఫరీదుల యాదయ్య, చెవుల పరశురాములు, ధరావత్ సురేష్‌నాయక్, సోమనర్సయ్య, రవీందర్, నూకల బాల్‌రెడ్డి, కోడూరి మహాత్మాచారి, తాటికాయల రాజేందర్, తిప్పరబోయిన కృష్ణ, ఎంపీటీసీలు పేర్ని ఉషారవి, అల్లిబిల్లి కృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ చీమలపాటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

వీరాంజనేయస్వామి దేవస్థాన కమిటీ ఎన్నిక

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తాటికొండ వీరాంజనేయస్వామి దేవస్థాన కమిటీ అధ్యక్షుడిగా పాలకుర్తి నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దేవాలయంలో గురుస్వామి పాండుస్వామి ఆధ్వర్యంలో మంగళవారం కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా పాలకుర్తి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా నారబోయిన మల్లేశం, ఉపాధ్యక్షుడిగా పర్శ రాజు, కార్యదర్శులుగా గుమ్మల కృష్ణమూర్తి, లాల్‌రమేష్, కోశాధికారిగా నీల రమేష్, ప్రచార కార్యదర్శిగా ఎడమ రమేష్, గౌరవ అధ్యక్షులుగా బొంగోని యాదగిరి, రవికుమార్, శ్రీనివాస్, బద్రి, కుమారస్వామి, మహేందర్, పర్శ రాజు, కుసుమ రమేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ వీరాంజనేయస్వామి గుడి కమిటీ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందన్నారు. గ్రామ పెద్దలు, భక్తుల సహకారంతో ఆలయ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. కమిటీ సభ్యులు దామెర శ్రీను, తిరుమలేష్, వెంకటస్వామి, శివ, మహేందర్, రాజు, నాగరాజు, శ్రీకాంత్, మధుకర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, రవి, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలి

- ఏసీపీ అంబటి నర్సయ్య

పాలకుర్తి టౌన్: అన్ని గ్రామాలు, మండల కేంద్రాల్లో ఉన్న ఫెర్టిలైజర్ దుకాణాల్లో నాణ్యమైన విత్తనాలు, ఎరువులనే విక్రయించాలని ఏసీపీ అంబటి నర్సయ్య అన్నారు. మంగళవారం పాలకుర్తి మండల కేంద్రంలో దేవరుప్పుల, కొడకండ్ల, పాలకుర్తి మండలాల ఫెర్టిలైజర్ షాపులు, వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఏసీపీ మాట్లాడుతూ స్టాక్ రిజిస్టర్లలో నిల్వలు చూపాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సమన్వయం కల్పించేందుకు సమావేశాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ మహేందర్ రెడ్డి, ఎస్సైలు ప్రసన్న కుమార్, శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ ఏఓ శ్రీనివాస్ రెడ్డి, ఏఈఓ రాధిక, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.